# వలలూ గోతులూ

## 1

గొప్ప నాటకకర్తా, నొబెల్‌బహుమతీ పొందిన బెర్నార్డ్‌షా యేవిషయమైనా హాస్యయుతంగా చెప్పేవాడు సీరియస్‌గా వుండటం అలవాటు లేదా యనకు అలాంటి వుదాహరణలు చాలా వున్నాయి, ఈ ప్రపంచం కష్టభూయిష్టము అనేకన్న, యెక్కడ చూసినా వలలూ గోతులూ అనేవాడట. ఒకసుంద రాంగి షాని అడిగిందట మనం పెళ్లాడితె నా అందమూ నీ తెలివి తేటలూ వున్న వాళ్ళు కలగచ్చు. పెళ్లాడుదామా? దానికి షా నవ్వుతూ ఓవేళ మనసంతానానికి నా అందం నీతెలివి తేటలు వస్తేనో. అన్నాడట. దానికామె కోపగించి వెళ్లిపోయిందిట. వైద్యంగురించి మాట్లాడుతూ, ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో చేరితే, రోగిచచ్చి పోయినా. పంపేయక, వుండనీయుండి ఇంకా మందులు వాడతాం బతుకుతాడు అంటారట ప్రభుత్వ హాస్పటల్లో చేర్పిస్తే, నయమయీ కాకముందే పంపేస్తూ నయమైందిపో. అంటారుట.

బావమరిది గోపాలం పార్థసారథి బావను హెచ్చరిం చాడు. బావా! గోతివేపు నడుస్తున్నావు. గోతిలోపడతావేమో, మరోదారిన వెళ్లు. సారధికి తన కెవరూ సలహాయివ్వటం నచ్చదు.

తన సంగతి తను చూచు కోగలననీ, గొప్పయోచనా పరుడవనీయిగో నవ్వుతూనే తిప్పికొడతాడు, పైకి తేలడు. నీపక్కింటివారు వల పన్నుతున్నారు వలలోపడేవు వలపించు వూలకోరి అని నవ్వివెళ్లివెళ్లాడు,

గోపాలానికి సెప్పలేదు. బావను కవ్వించటమే ముఖ్యోద్దేశం. నవ్వి యింటివేపు నడిచాడు.

## 2

పార్ధసారిథి బావ యెట్లావున్నాడోనని చూడవెళ్లాడు గోపాలం, ఇల్లుకనుక్కుని వెళ్లేప్పటికి గంట పట్టింది, లిసుగు జెందకుండా, నిరాశపడకుండా, వాకబ్‌చేసి నడిచి నడిచి యిల్లు చేరాడు గోపాలం

తీరావెళ్ళి బావను చూసి ఆనందిద్దామనో, గర్వపడదామనో అనుకుంటే, బావపెద్దసైజు గోతిలో వున్నాడని గ్రహింపుకి వచ్చింది కొత్తధాన్యం నిల్పచేసే పాతరకన్న పెద్దదే ఆగోయి యేడవాలో నవ్వాలో తెలియలేదు యేడుద్దామంటే పైకిపటాటో పంగావున్నది నవ్వుదామంటే లోపలలొటారం కంటబడింది.

బంగ్లాయెమో గ్రాండ్‌గానే వున్నది, బంగ్లాచుట్టూ ఖాళీ స్థలమున్నది బంగ్లాకి వెనుకవేపు, కూరపాదులు పూలమొక్కలు వంగ, బెండ, బీర, చిక్కుడు కాక, ఆకుమరులువున్నాయి.

బంగ్లాముందు క్రోటన్సు. మాలతీమాధవం, కొబ్బరి చెట్లు, వంపెంగ, మందార మాలతీగ, జాజిమల్లె విరజాజి, తీగగులాబీ వున్నాయి.

బంగ్లాకి మరోవైపున, గజనిమ్మ. నారింజ, బత్తాయి పనస, రేగిచెట్లున్నాయి, దోరకాయులు కిందరాల్తాయి పాల సపోటా విరియగాసింది పుడతలు దిలకలు కొరికిపడేయకుండా

ఇద్దరుజమాన్లు కర్రలతో కావలావున్నారు. ఫెన్సుదగ్గరగా పెద్దదానిమ్మ చెట్టు వళ్లు షడతలు తినకుండా గుడ్డలుకట్టారు

బంగ్లాకు తగ్గజనాభా బంగ్లాలోకలకలలాడు తున్నది. పార్థసారధి బావ ఆత్మీయులు, బంగ్లాయెక్స్టెండ్ చేసిన భాగంలో వండుకుని, తలుపు లేసుకుని మడిగా భోజనాలు చెస్తారు. పీటలు విస్తళ్లు వాడుతారు. ఒక అయ్యంగారబ్బాయి మడిగట్టి నవ్వుతూ వారు సూచించినట్లు వంటచేస్తాడు. పేరు మురుహా, పదహారేళ్లు తెలుపు.

వంటిల్లు స్టోర్‌రూమ్, స్నానాలగది దూరంగావుంటాయి. అందులో బావయిల్లాలు జాంబవతిలాగా వుంటుంది. ఆమె వంట చేస్తుంటే, మిరియం అనే మళయాళీకుర్రాడు చేతికింద సాయంగావుంటాడు ఒకప్యూన్ ముస్లిమ్, బావిలో నీరుతోడి మొక్కలకి పోస్తాడు గొప్పతవ్వుతాడు కూరలు కోసితెచ్చి యెదురుగావుంచుతాడు. జీతం వారం వారం యిప్పించలడి అని ఒప్పందం చేసుకున్నాడు, పెద్దకుటుంబంబం,

అత్తవారుగాబోలు గడబిడచేస్తూ, నాయరు చేసే నీ యిల్లాలు చేసేవీ, రుచీవచీ లేదని. వరండాలో కుంపటి మీద, కాఫీ, టీ, టిఫిన్ చేసుకుని తినితాగి గిన్నెల వతఃపడేస్తారు. పడేస్తారు పనిమనిషికి కేకవేసి పిలిచి తోమి యివ్వమంటారు. దానికి రెండుకళ్ళు మెల్ల పేరు కాంతమ్మ వంకులజుట్టు తట్టెడు కొప్పుపెడుతుంది తలతిప్పుతుంటే తమాషాగా వుంటుంది రవిక వుండదు. యెటు చూస్తున్నదీ తెలియదు.

పారకబడేయ్ మా అమ్మ యింటికి పూడ్చింది యీది నాపుఃనేనే బంగ్లా నూకాల విసిరేయేదీ? మెత్తలు తీయాలా? బాబు సెప్పె. మురుహా అడుగుతుండె చాక్కాయా పుతకాల. రెండేకాయి, కెండేకాయి అంటూ నిలబడింది.

కొంతనేల రేగడినేల ఖాళీ వుంటే, అక్కడనేలసాగు చేయించి వేరుశనగ చల్లించాడు పార్ధసారధి, అది మూడు నెలలపంట కాపువచ్చేపింది. వానలు పడంగానే మొక్కలు పీకేసి కాయలు తుంచేస్తారు. ఇంకావానలు పడలేదు, మరో వేపు కాసిని శనగచెట్లు, కొంచెం అవతలిగా ఒక కందిచెట్టు పెరిగి బాగా కాపువేసింది.

అత్తవారివేపునించి ఒక యువతి చెంబునీళ్లు పట్టుకెళ్లి వేరుశనగచెట్టు మొదట్లోపోసి తవ్వి చెట్టు లాగేసి శనక్కాయలు ఒలిచి పచ్చి పప్పులుతిని, రెండు శనగచెట్లుపీకి, యెండు ఆకులు నిప్పువేసి పుట్టించి మంటరాగానే శనగచెట్టు మంట మీదతిప్పింది. కాలినశనగలు లేతవితినేసింది. పిల్లలువస్తే వాళ్లకూ తుంపియిచ్చి తినమన్నది. వాళ్ళు నవ్వుతూ తింటున్నారు.

ఒకాయన కొబ్బరిచెట్టుపాకి బోండాలు తిప్పికిందబడేసి దిగివచ్చాడు. కొడవలి కావాలని అడిగి తెచ్చాడు పెచ్చుతీసి కన్నంబడెసి నీళ్లుతాగాడు, అవి గీటికాయలు చాలా నీరు వుంటుంది. గిన్నె తెమ్మంటే పిల్లలు తెచ్చారు. రెండుబోండాల నీళ్లుగిన్నెలోకి వంచి గ్లాసులు తెమ్మని, వాటిల్లో కొబ్బరి నీళ్ళు పోసిపిల్లల కిచ్చాడు.

ఒకట్యూటరు వచ్చాడు. ఇద్దరుపిల్లలు బుద్ధిగా వెళ్ళి వలకా పుస్తకాలు వట్టుకొచ్చారు పాఠం మొదలైంది.

నిద్రలేవగానే, నేరుగా వెళ్ళి, మరుగన్‌కి దణ్ణంపెట్టి లెంపలేసుకుని, కాలకృత్యాలు తీర్చుకుని నిన్నటి పాఠంచదివి, ఒప్పచెప్పేది, అన్నాడు లెక్కలు ఇంగ్లీష్‌పాఠం కానిచ్చి అయ్యప్ప కథచెప్పి వెళ్ళిపోయాడు.

ఒక ఆంగ్లోయిండియనమ్మాయి వచ్చింది. పాతికేళ్ళుం టాయి. గౌనూ బాబ్డ్‌జుట్టూ, స్లిప్పర్సూ వచ్చింది. కుర్చీలో కూచుని పిల్లలకి యింగ్లీషులో సంభాషణనేర్పేది. గ్రామఫోన్ తెచ్చి రికార్డ్‌పెట్టి, అసంగీతానికనుగుణంగా స్టెప్‌డాన్స్ నేర్పి వెళ్ళిపోయింది.

పదకొండు గంటలకి ఒకడాన్సుకి మాష్టరొచ్చాడు. వాడిది బెంగుళూరు, సన్నగా పొట్టిగా నల్లగావుంటాడు. ఇద్దరు చిన్న ఆడపిల్లలకి, అభినయం, భరతనాట్యం, ముద్రలూనేర్పాడు అరగంట నేర్పాడు.

దుడ్డుకావాల అయ్యనడిగి తీసివుంచు. మరోక్లాస్‌కి పూడ్చి తిరిగివచ్చేస్తా తిండిలేదు, అని అభినయంతో సహాచెప్పి వెళ్లాడు.

యెట్లాగైతేనేం డైనింగ్ రూమ్‌లో డైనింగ్ టేబిల్ ముందు పార్థసారధిబాబ ప్రత్యక్షమైనాడు.

ఉద్యోగవివరాలు తెలియపుగానే, వూపిరాడని పని మూలగావున్న ఫోన్ మోగుతూనే వుంటుంది అందుకోవాలి.

వాకిట్లో యెవరో మొరో్రిమంటారు వీథిలోకెళ్ళి వారిని శాంత పరిచి పంపేయాలి,

భోజనమవుతున్నంత సేపూ కంప్లెయింట్స్ వినాలి ఆ కంప్లెయింట్స్‌లో హెల్త్ ప్రాబ్లమ్స్, యెమర్జన్సీ కేసులూ వినాలి మళ్ళా అందడుట బావ,

గొప్పయింజనీరైన విశ్వేశ్వరయ్య నూటరెండేళ్లు జీవించాడు, రోజుకి అయిదు గంటలు కబోలు నిద్రబోయేవాడుట. తక్కిన టైమంతా పనే,

అలాగే పార్ధసారధిబావ భోజనమయాక ఒక్క అరగంట మంచమీదవాలి నిద్రతీస్తాడు కలెక్టర్ బంగ్లానించి జీప్‌వస్తుంది.

సాయంకాలమంతా, రక్షణ శాఖవారూ. పురజనులూ సోషల్‌వర్కర్సూ వస్తారు రాత్రిళూ ఫోన్ రింగ్ రింగ్ మని నిద్రమెలకువ తెప్పిస్తుంది,

మర్యాదలు చెల్లించి, పట్టు వస్త్రాలతో సత్కరించి రైలు ఖర్చులుచ్చుకుని అతిధులలోసగం మందైనా నిర్గమించారని, పార్ధసారధి వూపిరితీసుకున్నాడు.

రాత్రివదకొండున్నరకి విరామం లభించింది ఇద్దరూ వరండాలో దీవంకిందకూచుని గుండ్రని బల్లమీద పేకవుంచి, అయిదువందలనాలుగు అనేగేమ్ ఆడుతున్నారు చల్లగావున్నది

నెలకుసుమారుగా యెంత ఖర్చు అవుతుంది బావా అనడిగాడు గోపాలం దాడుగానీ యిస్తోకుగానీ వచ్చిందా అని చూసుకుంటున్నాడు

ఊహించుదూ అన్నాడు సారధి ఫైల్ చూపిస్తూ లెక్క చూపేందుకు ఒక అరఖు గుర్తుకనబడేట్టు ముక్కజరిపాడు అయిదు గుర్తులు అయిదు వందలు,

అయిదువేలదాకా లెఖ్కవేశాను.

అయిదువేలే మూలకిరా బావా! మునిసామి స్టోర్కీపర్ రెండువేలనోట్ల కట్ట బల్లమీదుంచి అప్పయిస్తుంది సామీ మీ యిక్కట్టు చూడలేను, అప్పయిత్తునా అని నిన్న తొమ్మిదో తారీకడిగితే తలవూపితిరి సామీ మెల్లమెల్ల చెల్లుపెట్టచ్చు సామీ అన్నాడు పొద్దున సగం చెల్లించటం కళ్లారాచూశావు, అన్నాడు సారధి బొత్తిమీద నించిముక్కతీశాడు రాటీవచ్చింది తురుపు యిస్తోకా చూపించచ్చు వడ్డులాగాలి వట్టు గోపాలానికిపోయింది

అందుకే కాసేపు గుండె కొట్టుకోటం మానేసింది. నీవిలా ఔతావనకోలేదు డబ్బుపెట్టి పేకాడిగెలుస్తు డిలాసాగా తిరుగుతూ స్వేచ్ఛ అనే ఆస్తిగలిగివుండేవాడివి నవ్వుతూ మాట్లాడటం వప్పితే చిడిముడి పాటూ, అదుర్దా యెరగవు చాలా పెద్ద గోతిలోనే పడినట్టున్నావే, నేనానాడే గోతివేపు నడుస్తున్నానని వార్నింగిచ్చానే బావా! నన్ను ఖాతరుచేశావుగాదు. నెత్తిమీద కళ్లుపెట్టుకుని ఆకాశం చూస్తూనడిచావేమో, నేల మాస్తు నడ వకపోయినా ఇంతపటాటోపమేమిటి దులపరించుకు పారిపో లేదూ ప్రవరాఖ్యుడల్లే అని నవ్వి మళ్లావట్టు లాగాడు గోపాలం

కౌపీన సంరక్షణార్థం అయంపటాటోపః. నువ్వు చెప్పిందీ చేశానురా బావా. కాని బెల్లంచూసి వాసనపట్టి చీమలూవచ్చినై బారులు కట్టి మంచి నీళ్ళటాంక్కి తూము లెక్కువైనై ఒక

రిద్దర్ని దులపరించుకుని గోతులోపడకుండా రాస్తామీదేనడిచా, కాని టాంకుకి కావలా కాసేదీ, నీళ్లాదిగే మనిషితో పెద్దఅవసరమే పడింది అదుగో అప్పుడే గోతులోపడ్డా యిప్పటికి రోడ్డెక్కుతానో యేమో నీసంగతిబావుందా. హాయిగా స్వేచ్ఛగా వున్నావా అన్నాడు సారధి ముక్కలు కలిపి పంచి తురుపు తీసిముక్కల బొత్తి దానిమీదుంచాడు.

అయ్యో! బావా! నిన్ను చూసి సంతోషిద్దామని వెతుక్కుటూవచ్చా నాసంగతెత్తకుండావుంటే మంచిదేమో అన్నాడు గోపాలం తురుపుయేమిటని చూశాడు కళావరు తనముక్కలు సద్దుకున్నాడు. దిగు. అన్నాడు.

యేమైందీ వలలో పడ్డావా వలవేసివట్టారా? యెరచూసి భ్రమిశావా? వలతెంపేయలేదూ! అలా అంటూ వదిబంతిదిగాడు గోపాలం ఆసువేసి పట్టుతీసుకున్నాడు తాను రాజు దిగాడు సారధి వదివేసి తీసుకున్నాడు, ఆ ఆటలో రాజుకన్న వది బంతే పెద్దది.

నాఖర్మ! అనినెత్తి కొట్టుకున్నాడు గోపాలం ఒకసారిగాదు నాలుగుసార్లు వలతెంపి పారిపోయినా. అయిదోసారి తప్పించుకోలేక పోయినా వలతాళ్ళు బలంగావున్నాయి ఆట ఆడుతూనే మళ్లా అడిగాడు గోపాలం నీగృహిణి యింటిఖర్చుల్లో పాలు పంచుకోదూ? తలకుమించిన ఖర్చేవున్నది నీనెత్తిన. అన్నాడు సానుభూతి తెలుపుతూ.

దానిపేరేగోయి గోపాలం బావా! పాలు పంచుకోకపోగా తండాలు తండాలుగా వచ్చేతనవారికి ఫ్రీ గా యిచ్చు కుంటుంది. మొదటిమో నిర్మోహిలాగా, అండదండ వున్నట్టే ఆదరిం చేవారున్నట్టే కనిపించింది. గోతులోబడ్డాకగానీ అసలు రంగు తెలిసిరాలేదు. ఈగృహిణికి టాంకులో నీళ్లు నిల్వ వుంచు కుని మితంగా నీళ్లోదలాలని తెలియదు చాతగాదు గూడాను. అని అర్ధమైంది. అలా అంటూ బొత్తిగావున్న ముక్కలపై ముక్క తీసుకుని చూస్తే తురుఫు తొమ్మిది వచ్చింది. ఇంక జాగర్తగా పట్టుబట్టి ఓకులు చేసుకోవాలి గెలుపుముఖ్యంగాదూ మరి అయిదొందలు చేయాలి

యెందుకు తప్పించు కోలేక పోయావూ వించాము గోపాలం! కానీమరి నీవేడిగాలి అన్నాడు సారధి

మగడు చాలన్నది పిల్లామేకా జంఝాటం అక్కర్లేదన్నది అప్పటికి జాబ్‌లో వున్నది ఇద్దరం జాబ్స్‌చేసుకుంటూ ఖర్చు చేసుకుంటూ, ఒకర్నొకరు హర్ట్‌చేయకుండా ఆనందంగా హాదు పుగా జీవితం గడుపుతూ, విదేశాలు చూసివద్దాము. అన్నది వల అనే స్త్రీ అన్నిటికన్నా రంగులబలమైన తాడు తాను మిలియనీరెస్‌ను అన్నది. మెరిసేదంతా బంగారంగాదని సమయానికి గుర్తురాలేదురా పార్ధసారధిబావా! వేషమూ అలాగే కనిపించింది ఖర్చూ అలాగే చేసింది, నాకళ్లను నేనునమ్మాను డబ్బు సంపాయించాలని గాక పొద్దు పుచ్చేందుకే జాబ్ చేస్తున్నానన్నది నన్ను రాజాలాగా చూస్తానన్నది. నాదేం పోదుగదా అనుకుంటూ, ఆమె మెడచుట్టూ తాడుకడుతున్నా నని ఖరీమపడుతూ నామెడకు వున్నవుచ్చు చూసుకోలేదు.

ఇహ అక్కడనించి రంగుల ఫిరాయింపు చూశా వూసరవెల్లి వయం మొదటజాబ్‌కి తిలోదకాల్చింది. అదియెర్రరంగు. రెండోది ఒక్కక్కరే వచ్చి చదువులు సాగించారు. నేనే మొదటి సంతానం. చిన్నవాళ్ళ నాదరించి పైకి తేవాలి జాబ్స్ రాగానే వాళ్ళే వెళ్ళిపోతారు. అని నానోరు నొక్కేసింది. యెందులేరా బావా! కడుపు చించుకుంటే కాళ్ళ మీదపడుతుంది, అంతకంతకు బాధ్యతలెక్కువ చేసింది. వరపతి వుపయోగించు, గ్రీజ్ చేయకుర్లేకుండా జాబ్స్‌యిప్పించకున్నది. చివరి రంగు పిల్లలుకలగలేదనే మానసికవ్యాధికి గుర్తై హెల్తుత్ యెలావుంటుందో చూపిలది. రీజన్ చేశా మొదటి ప్రమాణాలు గుర్తుచేశా. లాభించలేదు చివరికి యెడాప్ట్ చేసుకోమన్నా. మరో పెద్ద ఆపద తెచ్చిపెట్టింది, అంతాకలిసి ప్లాన్‌వేశారు. నేను పనికట్టలేక పోయినా యెడాప్షన్ జరిగిందిగానీ, చట్టప్రకారం కాగితాలు వాయించుకోలేదు. దాంతో అయెదాప్టెడ్ ఛైయిల్డ్‌ను యిచ్చేయని కన్నతల్లి తనలవ్వర్ ప్రోద్బలంతో లాయర్ నోటీసిప్పించి, దావావేసింది. కోర్టుకీడ్చింది దాంతో లాయరు బాగుపడగా, నాకు తిరుక్షవరం నున్నయతి అయింది పెన్నీలేస్ అయాక అందరూకలిసి ఆడిన నాటకం యొక్క స్క్రిప్ట్ నా బ్రెయిన్‌కి అందింది, మొదటే పకడ్బందీగా అఫీషల్ పేపర్సు వాయించుకోలేదటనేను అది యెడాప్షన్‌కాదుట గోపాలం విషాదంగా నవ్వి అందమైన మెత్తని టోపీతీసేసి తలమీద రాచుకున్నాడు సారధి చూచాడు,

ఇప్పుడిహ నేను మళ్లా జుట్టుపెంచుకొని, నాజుట్టు వాళ్ళ చేత చిక్కకుండా జాగర్తగా ఉండాలి. అందితే జుట్టు అందక పోతే కాళ్లూ అదీ వారి పాలసీ ప్రమాదోధీ మతానుపి అన్నారు దేవుడంటూ ఒకడులేడా వుండి పూర్వొకమునా అని చూస్తున్నా ఆటముగిసింది నువేచేగెలిచి అయిందలూ చేసుకున్నవు. ఇంక తరువాతి ఆటలో, పట్టు పట్టటమే. అదీ చేయగలవులే. తురుఫు ముక్కలేదా పార్థసారధిబావా! ఒంటి గ టదాటింది. మనం చూసుకోలేదు, అని ఆవలిస్తూ చిటికవేస్తూ ఒళ్లువిరుచుకుంటూ లేచాడు గోపాలం.

కథా నిలయం
5239
శ్రీకాకుళం

-**-